ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 16 మే, 2026 | పేజీలు :08

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు: కలెక్టర్ హరిత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** గ్రంధాలయాలు విజ్ఞాన భాండ గారాలు పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగా ఉపాది మార్గాలె కాకుండా జ్ఞానవికా సంతో మధురానుభూతి ఆనందం పొందాడానికి ఉపయోగపడుతుందని యువత పుస్తకాలు చద వడం తప్పని సరిగా అలవర్చుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ప్రజాపాలన–ప్రగతిప్రణాళిక కార్యక్రమ ములో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయ దినోత్సవము కార్యక్రమ ములో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కామడే అనిల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు జిల్లా విద్యా శాఖా అధికారి లలితతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గ్రంధాలయా లలో ఎన్నో నవలలు, చరిత్రకు సంబందించిన పుస్తకాలు గొప్ప వారి చరిత్రకు సంబందించిన పుస్తాకాలు గ్రంధాలయాలలో అందుబాటులో వుంటాయన్నారు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంధాలయాలు చక్కని వేదిక అని అన్నారు. గ్రంధాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు జిల్లా గ్రంధాలయ శాఖ అధికారులు పాఠకులు,కవులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు వేగవంతంగా పూర్తి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** జిల్లాలో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సంబంధిత అధికారు లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనుల అమలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంద న్నారు. రాబోయే 25 రోజుల్లో కార్మికుల హాజరు గణనీ యంగా పెంచి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ముఖ్యంగా ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిం చారు.నెలాఖరు వరకు ఎక్కువ మంది కార్మికులను సమీక రిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి మండలంలో కనీసం 200 మంది కార్మికులతో ఉపాధి హామీ పనులు నిర్వహించా లని,పాలకుర్తి, ముత్తారం,ఓదెల, సుల్తానాబాద్,పెద్దపల్లి, ధర్మారం మండలాల్లో కనీసం 150 నుంచి 200 మంది వరకు కార్మికుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజూ ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల మధ్య కార్మికుల మొబిలైజేషన్ జరి గేలా చూడాలని, ప్రతి మండలంలో సగటున 305 మంది వరకు హాజరు సాధించే లక్ష్యంతో పని చేయాలని తెలిపారు. కార్మి కులు చేసిన పనికి ఎంత చెల్లింపు వచ్చిందో అదే రోజున స్పష్టంగా తెలియజేయాలని అధి కారులను ఆదేశించారు.కొన్ని మండలాల్లో ఆఫ్ కార్డుల సమస్యలు ఉన్నాయని గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచిం చారు. ఉపాధి హామీ పథకంలో ప్రధాన పనులు, ఎంఎంఎస్ నమోదు, సగటు హాజరు, అవసరమైన అభివృద్ధి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ముత్తారం, జూలపల్లి, శ్రీరాం పూర్ మండలాల్లో పాడైపోయిన కాలువల పూడికతీత పనులను ప్రాధాన్యతతో చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు.ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షిస్తూ రద్దు చేసిన ఇళ్లను ఇతర అర్హులైన లబ్ధిదారులకు వేగంగా కేటాయిం చాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం 605 శాంక్షన్ ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయని, గ్రౌండింగ్ పూర్తిచేసిన ప్రతి ఇంటికి 5 రోజుల్లోపు శాంక్షన్ ఆర్డర్లు జారీ చేయా లని ఆదేశించారు.ప్రతి మండలంలో కనీసం 10 నుంచి 15 ఇళ్లకు గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎల్3 నుంచి ఎల్1కు మార్పుల విషయంలో ప్రభుత్వం నిర్దేశిం చిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఫీల్డ్ స్థాయిలో పరిశీలన అనంతరం గెజిటెడ్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.వచ్చే వారం వ్యక్తి గత ఐహెచ్‌హెచ్‌ఎస్ శాంక్షన్లు జారీ చేయాలని, అవసర మైన చోట చీటా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లులు జమ అయిన అనంతరం స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న 2బిహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ప్రక్రి యను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్ పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, ఈఈ పీఆర్, హౌసింగ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముందస్తు అప్రమత్తతతో
# విపత్కర సమయాల్లో నష్ట నివారణ




కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ముందస్తు అప్రమత్తత ద్వారానే విపత్కర సమయాల్లో నష్టపోకుండా ఉండగలు గుతామని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. భవిష్య త్తులో వచ్చే విపత్తులను ఎదుర్కునేందుకు సన్నద్ధతపై నిర్వహించనున్న మార్క్ ఎక్సర్‌సైజ్ వివరాలను హైదరా బాద్ నుండి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ డైరెక్టర్ నుండి మేజర్ జనరల్ సుధీర్ బేలాల్ , ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొ న్నారు. ఈ సందర్భంగాయ ఆన మాట్లాడుతూ, ఈ నెల 18వ తేదీన వై.ఎస్. ఆర్. కాలనీలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికా రులు అంతా భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఇటు వంటి ముందస్తు సన్నదద్త ద్వారా ప్రజల్లో విపత్కర పరిస్థి తుల సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగా హన ఏర్పడుతుందని అన్నారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి ప్రాణ నష్టాలు జరగకుండా కాపాడుకోగలుగుతా మని తెలిపారు. ఈ వీసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీ రత్నకళ్యాణి, అగ్నిమాపక శాఖ అధి కారి ప్రభాకర్, సిపిఓ జీవరత్నం, డి.ఎం.హెచ్.ఓ. రాజేం దర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వమే
# కొనుగోలు చేస్తుంది: సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, మాయమాటలకు మోసపోవద్దని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం వేల్పూర్, భీమ్ గల్ చేంగల్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను సంద ర్శించారు. ఆయన వెంట రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నగేష్‌రెడ్డి పాల్గొనగా ఈసందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లా డారు. జిల్లాలో వర్షాకాలం పంట ఆరు లక్షలకు పైగా పంట పండించామని, అదేవిధంగా రెండో పంట కూడా ఆరున్నర ఏడు లక్షలు అని చెబుతున్నారన్నారు. ఇప్పటివ రకు అంతటా కొనుగోలు పూర్తయ్యాయన్నారు. కమ్మర్ పల్లి రెండు మూడు రోజుల్లో ధాన్యాన్ని బయటకు పంపిం చటానికి ప్రయత్నం చేస్తున్నామని, రైతులు ఎక్కడున్న మట్టి కొట్టుకపోవటం మొరం కట్టుకోవటం చెరువులు తీయటం వాటికి ఎటువంటి డబ్బులు కట్టే అవసరం లేద న్నారు. ఎక్కడ టిప్పర్ కూడా టిప్పర్ ఆపవద్దని ఆఫీసర్‌కు చెప్పారు. శ్రీరాంసాగర్ మట్టి బాగుంటుందని, మీకు అవ సరముంటే అక్కడ నుండి తీసుకవచ్చు డబ్బులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఇసుకకు పర్మిషన్ తీసుకోవాల న్నారు. రాష్ట్రంలో ఇన్ని ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం ఎక్కడ ఏ ఆఫీసర్ డబ్బులు అడగట్లేదు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో రమేష్ రెడ్డి, నర్సారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీన్, రమణ, దామోదర్, నరేందర్, మోహన్, బాలయ్య, హరికిషన్, జంగన్న, మల్లయ్య, సుభాష్, గంగాధర్, మహేందర్ పాల్గొన్నారు.



# ధర్మపురి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం కో ఆప్షన్ ఎంపికపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు కో ఆప్షన్ స్థానాలకు ఎన్నిక నిర్వహించగా స్పెషల్ నాలెడ్జ్ మహిళా కోటాలో ఆశెట్టి మమత,జనరల్ కోటాలో గరిగె అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మైనారిటీ మహిళా కోటాలో మొహ్మద్ నఫీజ్ సుల్తానా,జనరల్ కోటాలో షౌకత్ పాషాలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులను చైర్ పర్సన్ నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఐ.రామయ్య, కమిషనర్ శ్రీనివాసరావులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, ఎస్.సంతోషి, జక్కు పద్మ, అయ్యోరి వేణుగోపాల్, వొజ్జల లక్ష్మణ్, కె.పవన్ కుమార్, వి.విజయ్ బాబు, వి.రమాదేవి,జె. సువర్ణ, వి.నాగలక్ష్మి , చుక్క సంధ్య, ఎం.ప్రశాంత్ టౌన్ ప్లానింగ్ అధికారి కె.శ్రీనివాస్, మేనేజర్ బాలె గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి




**ప్రజాపక్షం/మల్లాపూర్ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ముస్లిం మత పెద్దలు, పోలీస్ సిబ్బంది,ఉన్నారు.

## మచ్చుపేటలో లో-ఒల్టేజీ సమస్యకు చెక్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డు ప్రజల దశాబ్దాల లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన నూతన సింగిల్ ఫేస్ డీటీఆర్ (ట్రాన్స్ ఫార్మర్) అధికారికంగా ప్రారంభమైంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, స్థానిక సర్పంచ్ చిలివేరి జ్యోతిలక్ష్మణ్లతో కలిసి ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చొప్పరి సదానందం మాట్లాడుతూ.. ఒకటో వార్డు పరిధిలో విద్యుత్ లోవోల్టేజ్ కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. మంథని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజల మౌలిక వసతుల కల్పనకు మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.విద్యుత్ కష్టాలు తీరడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమల్ల సంధ్య తిరుపతి, కలవేనా దేవరాజు, మాజీ సర్పంచ్ మేడగొని సతీష్, విద్యుత్ శాఖ ఏఈ రాజేందర్, లైన్‌మెన్ అమీర్ ఆలీ,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు రవి, బక్కతట్ల రామ్మూర్తి, పంజాల తిరుపతి, ముత్తె లచ్చన్న, పిట్టల కుమార్, గుర్రలా రాయమల్లు, కలవేనా మొండి, శ్రీరారపు రాజయ్య, ముత్తె లింగయ్య, రాజయ్య, కంచు సది,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు ఆవులు గోశాలకు తరలింపు



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతున్న పశువుల విషయంలో ధర్మపురి పోలీసులు కొరడా ఝులిపించారు.పోలీసు శాఖ,మున్సిపల్ పక్షాన ఇప్పటికే పశువుల యజమానులకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో చాలామంది యజమానులు బాధ్యతగా స్పందించి పశువులను జాగ్రత్తగా సంరక్షించుకుంటున్నారు.కాగా శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారులపై యజమానులెవరూ లేకుండా మూడు ఆవులు స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు కల్గించడంతో వాటిని పోలీసులు, మున్సిపల్ సిబ్బంది తాటిపెల్లి గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించి అట్టి పశువుల యజమానులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.పట్టణ ప్రజలు,పశువుల యజమానులు పోలీసు, మున్సిపల్ శాఖ కు సహకరించి పట్టణంలో శాంతిభద్రతలు,ట్రాఫిక్ నియంత్రణ,పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఎస్సై మహేష్ కోరారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో లో శుక్రవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పొలాస పరిశోధన సైంటిస్ట్ డాక్టర్ స్పందన భట్ ,శాస్త్రవేత్త సుమలత పాల్గొని రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక ఎరువులు వాడకం మానుకోవాలని ,సేంద్రియ వ్యవసాయం పైన దృష్టి పెట్టాలని ,పచ్చి రొట్ట సాగు ,పంటల మార్పిడి వరిలో సన్న రకాలను బిపిటి 5204,కే ఎన్ ఎం 16 38 ,జేజిఎల్ 17 98 ,జైశ్రీరామ్ ,హెచ్ఎంటి వంగడాలను సాగు చేయాలని ,వాతావరణ నీటి కాలుష్యం తగ్గించుకోవాలని పంటల్లో చీడపీడల గురించి రసాయన ,పురుగు మందుల వాడకం పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్,మండల వ్యవసాయ అధికారిని కరుణ ,వ్యవసాయ విస్తరణ అధికారి అశ్విని,గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిఎస్‌పిలకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/జగిత్యాల :** శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘు చందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బదిలీపై వెళ్లనున్న అధికారులకు శాలువాలు కప్పి,జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు.ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు,నేర నియంత్రణ,యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్‌కు అసలైన గుర్తింపని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్ ,డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు,రఘు చందర్,శ్రీనివాస్, సీఐలు,ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే విజ్ఞానం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** పుస్తక పఠనంతోనే అందరిలో విజ్ఞానం పెరుగుతుందని కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ అన్నారు.శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రంథాలయంలో ప్రజాపాలన ప్రగతి విద్య దినోత్సం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రంథాలయ దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటి పరిక్షలకు సన్నతమవుతున్న విద్యార్థులు యువకులు గ్రంథాలయాలు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంపీవో ప్రభాకర్,సూపర్డెంట్ రఘువేందర్ రెడ్డి,కేజిబివి స్పెషల్ అఫిసర్ మాధవి కార్యదర్శి నర్సయ్య,వార్డు సభ్యులు పాల్గోన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రంథాలయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ప్రజల కోసం దినపత్రికలు,వారపత్రికలు, కథలు,నీతి పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రవీందర్, ఐఆర్పి శ్రీకాంత్, ఎంఐఎస్ కార్తిక్, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్,పడాల విజయ్ పాల్గొన్నారు.

## తూకం అయిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంటనే తరలించాలి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ ఐకేపీ కేంద్రం తోపాటు శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లును అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ సందర్శించి, కొనుగోలు చేసిన ఎఫ్ఏక్యూ వరి ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు.సంచులు నింపిన ధాన్యాన్ని త్వరితగతిన లారీల్లో లోడ్ చేసి పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్ యజమానికి హమాలీల సంఖ్య పెంచి లారీల రాకపోకలను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీఎస్ఎస్. వర ప్రసాద్, ఎంపీడీవో సిహెచ్. గణేష్,ఆర్ఐ,ఎపిఎం శంకర్, సర్పంచ్ బండి రాజేష్, జీపీఓలు, సిబ్బంది, సెంటర్ ఇన్‌చార్జీలు,పంచాయతి కార్యదర్శి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభకు ప్రిన్సిపాల్ సంజీవ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయి ఫలితాల్లో మొదటి స్థానం సాధించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్. గణేష్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ కుమార్ ను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు, నగదు బహుమతి అందుకోవడం గర్వకారణమని అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** పుస్తక పఠనంతో విజ్ఞానం మరింత పెంపొందుతుందని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్ పేర్కొన్నారు. విద్యాశాఖ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉత్తమ పాఠకులను ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం ద్వారా జ్ఞాన వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, స్థానిక కౌన్సిలర్ సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి,ఎం.ఈ.ఓ చంద్రకళ,తదితరులు ఉన్నారు.



## ఫ్రీ ప్రైమరీ టీచర్లకు 26 వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఫ్రీ ప్రైమరీ టీచర్లకు కనీస వేతనం 26వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి అనుబంధ సంస్థ ఫ్రీ ప్రైమరీ టీచర్స్ ఆయా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుభాష్ నగర్ ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఫ్రీ ప్రైమరీ టీచర్స్ ఆయా యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 నెలల జీతం కాకుండా 12 నెలల జీతం చెల్లించాలని 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అంగన్వాడి కార్మికుల లాగా డ్రెస్ కోడ్ అమలు చేయాలని ఫ్రీ ప్రైమరీ టీచర్స్, బీఈడీ,టిటిసి, డిఎస్సీ, డిఈడి, టెట్టు క్వాలిఫైడ్ అయినవాళ్లు టీచర్లుగా విధులు నిర్వహిస్తున్నారు ప్రభుత్వ టీచర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారనీ ప్రభుత్వం టీచర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల ఐదో తారీకు లోపు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాలను కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే నెల 20వ తారీకున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కూర రాకేష్, ఫ్రీ ప్రైమరీ టీచర్స్ ఆయా జిల్లా అధ్యక్షులు మంత్రి లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు నిషాని మాధవి, ఎం స్వప్న, హారిక,గిరిజ అంజలి, శాంత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎండల తీవ్రత దృష్ట్యా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ పరిధిలోని అడవి ప్రాంతంలో కందకాలు తవ్వుతున్న ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లనుగ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ దెబ్బ తగలకుండా ఉండేందుకే ఈ జాగ్రత్తలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి,చేనవేన సాయికుమార్,యార సునిత రాజిరెడ్డి,బండారి రవీందర్,ఎఎన్ఎమ్ కళావతి,ఉపాధి హామీ మేట్ రమేష్‌తో పాటు పలువురు కూలీలు పాల్గొన్నారు

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. సందర్భంగా మాట్లాడారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.

**కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో పరిశీలన..**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు వస్తున్నారు? ఏ ఏ అంశాలు నేర్చుకుంటున్నారో ఆరా తీశారు. తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కృషితో గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో తీసుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు. మిల్లులను పర్యవేక్షించడానికి కేటాయించిన సిబ్బంది అన్ లోడింగ్ లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. తనిఖీలో ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు సురేష్, షరీఫుద్దీన్, సుజాత, తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలలో 5వ రోజు "గ్రంథాలయాలు – జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి" అనే అంశంపై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పఠన చర్చా వేదికలు, గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శిగా నిలుస్తాయని తెలిపారు. జిల్లాలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం సుమారు రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ప్రాథమిక స్థాయి, హైస్కూల్ స్థాయి పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి సి.హెచ్. మల్లేష్ ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్. పి.ఎం. షేక్, జి. కవిత, స్థానిక కౌన్సిలర్ కమల్,గ్రంథ పాఠకులు,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులు: భాస్కర్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులని జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. సంక్షేమాధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన పుస్తకాలను జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమా ధికారి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ అయిన తల్లి దండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.నిరాధరణకు గురవుతున్న వయో వృద్ధుల కేసుల్లో కౌన్సిలింగ్ చేస్తు పరిష్కరిస్తున్న సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘం ప్రతినిధులను అభినందించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డే కేర్ సెంటర్, ప్రభుత్వ వృద్ధాశ్రమం, సఖీ కేంద్రం పరిస్థితులను వివరిస్తూ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల లో ఆర్డీవోలు వయోధికుల కేసుల పరిష్కారంలో మా అసోసియేషన్ సహకారంతో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ.హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే. సత్యనారాయణ,ఎం. డి. యాకూబ్, పబ్బా శివానందం, బుచ్చి రెడ్డి, కొండయ్య, చంద్రమోహన్, పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరానికీ దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ గర్రెపల్లి నందు 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా.గోల్డి బాల్బీర్ కౌర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ https://tgms.telangana.gov.in ద్వారా ఆన్లైన్లో ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.MPC, BPC, CEC, ACE ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నట్లు అదేవిదంగా ఆన్‌లైన్ అప్లికేషన్ ను కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యులు

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన,వందన గౌడ్, బండి అపర్ణ, వచన్ కుమార్ రెడ్డి, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర్ శర్మ వారికి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ, వి.వెంకట ప్రసాద్, ఆలయ ఉద్యోగులు వేద పండితులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కలను నిశితంగా గమనించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో గ్రామానికి అవసరమయ్యే మొక్కల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రా మంలో మొక్కలు నాటడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# లంచాలు తీసుకుంటే సస్పెండ్ చేయిస్తాం

### సొసైటీ సిబ్బందికి ఎమ్మెల్యే రామారావు పటేల్ హెచ్చరిక

**ప్రజాపక్షం / కుంటాల :** కుంటాల సహాకార సంఘంలో కొంతమంది సిబ్బంది రైతుల వద్ద నుండి బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని సిబ్బంది పనితీరులో మార్పు తెచ్చుకోవాలని లేకుంటే సస్పెండ్ చేయిస్తానని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. శుక్రవారం కుంటాల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మొక్కజొన్న కొనుగోళ్ళ జాప్యం తూకం, గన్నీ సంచులు లారీల కొరతపై రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. బలవంతపు వసూళ్ళకు పాలు పడుతున్నారని సిబ్బందిపై రైతులు ఆరోపించారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే అవినీతిపై పాల్పడుతున్న సిబ్బందికి వార్నింగ్ ఇచ్చారు. అనంతరం కుంటాల, అంబకంటి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. 15వ ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల గజేందర్, ఫ్యాక్స్ చైర్మెన్ సట్ల గజ్జారాం , డిసిసిబి డైరెక్టర్ తుర్పాటి వెంకటేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్‌పి. చైర్మెన్ జుట్టు అశోక్, అంబకంటి సర్పంచ్ ముజిగె రాణి, ఆర్ అండ్ బి డిఇఇ సునీల్ , ఏఇఇ విశాల్, పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ శృతిరెడ్డి, నాయకులు జి. వి.రమణారావు, ఐ.కే.ఆర్.పి.ఏ.నాలం శ్రీనివాస్, పిఎ.సి.ఎస్. మాజీ చైర్మెన్ జుట్టు లక్ష్మ ణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిపాల్, సాయినాథ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు చేర్చాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు తరలించి భద్రపర్చాలని జిల్లాకలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సారంగాపూఏర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో గల గోదామును పరిశీలించారు. ధాన్యం అన్‌లోడ్ అవుతున్న తీరును చూశారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు గోదాములో నిల్వ చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తగినంత మంది హమాలీలతో అన్‌లోడింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి, లారీలను వేగవంతంగా ఖాళీ చేయాలన్నారు. అన్‌లోడింగ్ పూర్తయిన వెంటనే లారీలు తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిరిగి పంపాలని తెలిపారు. ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం నిల్వ ఉండరాదని అన్నారు. ధన్యాం అన్‌లోడింగ్ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ గోదాము పరిశీలన ప్రక్రియలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్ విజయ కాంతారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యశోధలో కోమా పేషెంట్‌కు అరుదైన శస్త్రచికిత్స




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రోడ్డు ప్రమాదానికి గురై కోమాలో ఉన్న నిజామాబాద్ పేషెంట్‌కు సికింద్రాబాద్ లోని యశోధ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు ఆస్పత్రి ప్రముఖ న్యూరో సర్జన్ కెఎస్.కిరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని యశోధ మెడికల్ సెంటర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూరల్ నియోజకవర్గానికి చెందిన సుద్దులం గ్రామ నివాసి 35 సంవత్సరాల జక్కుల ప్రశాంత్ గత సంవత్సరం సెప్టెంబర్‌లో విధులు నిర్వహించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో రోడ్డుపై కుక్క అడ్డం వచ్చి కింద పడటంతో తీవ్ర గాయాల పాలై ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించకపోవటంతో తలకు, ముఖానికి తీవ్ర గాయాలై కోమలోకి వెళ్లాడన్నారు. ఇతర ఆస్పత్రులను తీసుకెళ్లి అనంతరం ప్రాణాపాయ స్థితిలోని ప్రశాంత్‌ను చికిత్స నిమిత్తం యశోధ ఆస్పత్రికి తీసుకరాగా ఉన్నత వైద్య మందించి ప్రాణాలు కాపాడామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి ప్రయాణం చేస్తే ప్రమాదం జరిగిన ఎలాంటి ప్రాణాహానీ ఉండదన్నారు. అనంతరం పేషంట్ ప్రశాంత్ మాట్లాడుతూ తనకు పునర్జన్మనిచ్చిన డాక్టర్ కిరణ్ తనకు దైవంతో సమానమన్నారు. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానిన వెల్లడించారు. సమావేశంలో ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ పాల్గొన్నారు.

# కార్పొరేటర్ టికెట్ ఇప్పిస్తానని బిజెపి నాయకుడి మోసం

### ఫిర్యాదు చేసిన బాధితురాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకుపై ఆపణలు వెల్లువెత్తుతున్న సమయంలో బీజేపీకి చెందిన మరో నేతపై ఓ మహిళ బాధితురాలు ఫిర్యాదు చేసింది. గత కార్పోరేషన్ ఎన్నికల్లో 49వ డివిజన్ కార్పోరేటర్‌గా టికెట్ ఇప్పిస్తానని బీజేపీ నాయకుడు బుస్సాపూర్ శంకర్ లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితురాలు పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారికి ఫిర్యాదు చేసినట్లు, ఎన్నికలలో మహిళా రిజర్వేషన్ వచ్చినందున పోటీ చేయాలని భావించి ఆసమయంలో బీజేపీ పార్టీ నాయకులు బుస్సాపురం శంకర్ పరిచయం కావటంతో అతను తన వద్దకు వచ్చి మీరు 49వ డివిజన్ నుండి పోటీ చేయాలని భావిస్తున్నారా, మీకు బీజేపీ పార్టీ నుండి టికెట్ ఇప్పిస్తానని, అందుకు లక్ష రూపాయల వరకు ఖర్చవుతుందని చెప్పారన్నారు. నేను అతని మాటలు నమ్మి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించానన్నారు. శంకర్‌పై చట్టరీత్యా తీసుకుని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తనను మోసం చేసిన శంకర్‌పై సంబంధించి 2వ పిఎస్ పోలీసులు స్పందిచడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా అధ్యక్షునితో పాటు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాకు సైతం ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రజలు అనవసరంగా ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అదునాతనమైన వైద్య సదుపాయాలతో బిబినగర్ ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, మల్లేశ్ యాదవ్, మఠం పవన్, ఎర్రం సుధీర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, బంటు ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల మధ్య ఘర్షణలో ఒకరి చేతి వేలు కొరికేసిన వ్యక్తి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మహిళల మధ్య జరిగిన ఘర్షణ చిలికి చిలికి గాలివానలా మారి ఓ వ్యక్తి మరో వ్యక్తి చేతివేలిని కొరికేసే వరకు వెళ్లింది. ఈ ఘటన ధర్లప్లి మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. హోన్నాజీపేట్‌కు చెందిన మచ్చ శోభ అనే మహిళ ఫిర్యాదుదారు గురువారం రాత్రి 7 గంటలకు ధర్పల్లి ఎస్సైకి ఫోన్ చేసి ఇంటి గొడవ జరిగిందని సమాచారం ఇవ్వగా ఎస్సై తన సిబ్బందితో కలిసి హోన్నాజీపేట్‌కు వెళ్లి విచారించగా ఫిర్యాదిని పెద్ది రాకేష్ అనే వ్యక్తి అకారణంగా ఇష్టమచ్చినట్లు బూత్ మాటలు తిట్టగా ఇట్టి విషయం తెలుసుకున్న ఫిర్యాది భర్త బాలయ్య ఎందుకు తిడుతున్నావని రాకేష్‌ను అడిగినందుకు పెద్ది రాకేష్, బాలయ్యను చేతులతో కొట్టి, తిట్టి ఎడమచేయి మధ్య వేలును కోరుకగా మధ్యవేలు గోరు వరకు తెగి కింద పడిపోయిందని ఫిర్యాదు మచ్చ శోభ తెలుపగా ఎస్సై ఫిర్యాది ఇంటి వద్దనే దరఖాస్తు తీసుకుని గురువారం రాత్రి కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పెద్ది రాకేష్‌ను పట్టుకుని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

# గ్రంథాలయాలే విజ్ఞాన భాండాగారాలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు మన గ్రంథాలయ జ్ఞానోత్సవం కార్యక్రమాన్ని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.పెద్దన్న ప్రారంభించారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు అని ప్రిన్సిపల్ అన్నారు. కళాశాలలో అన్ని రకాల అకాడమిక్:, కాంఫిటిటీవ్ పుస్తకాలు ఉన్నాయన్నారు. వీటితో పాటు డిజిటల్ లైబ్రరీ అందుబాటులో ఉందన్నారు. విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. పుస్తక ప్రదర్శన నిర్వహించడం అయినదని గ్రంథాలయానికి పుస్తకాలు బహుమతిగా ఇచ్చిన దాతలను అభినందించారు.

# తక్షణం జొన్నలను కొనుగోలుచేయాలి



**ప్రజాపక్షం/పిట్లం:** రైతులు పండించిన జొన్నలను తక్షణమే ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు చేయాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. శుక్రవారం పిట్లం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని లేకపోతే రైతుల ఆగ్రహావేశాలకు ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా సన్న వడ్లకు బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ళపై కేసు నమోదు

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న 6 గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని పిట్లం ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానికుల సమాచారం మేరకు తిమ్మానగర్ గ్రామంలో కల్లుకాంపౌండ్ ఎదురుగా ఖాళీ ప్రదేశంలో పేకాట స్థావరంపై దాడి చేయగాపేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 5350రూపాయల నగదు, 3 మొబైల్ ఫోన్లు స్వాదీనం పర్చుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# గ్రంథాలయంలో లైబ్రరీ డే వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నిజాంసాగర్ శాఖ గ్రంథాలయంలో లైబ్రరీ డే సందర్భంగా ప్రత్యేక పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, యువకులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎ త్తున హాజరై గ్రంథాలయ ప్రాధాన్యతను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయం ఇంచార్జీ రేఖ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందుతుందని, యువత ప్రతీ రోజు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప రజాపండరి, బంజపల్లి ఉపసర్పంచు అనీస్‌పటేల్, మాజీ సర్పంచు అంజయ్య, బాలసాయిలు, సందీప్‌కుమార్, వినయ్, కిరణ్, అశోక్ తదితరులతు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని ఒకరి మృతి



**ప్రజాపక్షం/ముప్కాల్ :** మెండోరా మండలం పోచంపాడ్ గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు దూదిగామ్ శివారులోని సబ్‌స్టేషన్ వద్ద జాతీయ రహదారి 44 పై హర్యానాకు చెందిన లారీ డ్రైవర్ నర్సయ్య టివిఎస్ ఎక్సల్‌ను టక్కర్ ఇవ్వగా తలకు తీవ్ర గాయాలతో కింద పడిపోయాడని తెలిపారు. కాగా చికిత్స నిమిత్తం నిర్మల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడని తెలిపారు. మృతుని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుహాసిని తెలిపారు.

# పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ డిమాండ్

**ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ :** కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ ధరలను వెంటనే ఉప సంహరించుకోవాలని సిఐటియు నిర్మల్ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపు వల్ల సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర మంత్రులు, అధికారం చేపట్టకముందు ధరలు పెంచబోమని, సామాన్యులకు అండగా ఉంటామని ఆచరణ సాధ్యం కాని మాటాలు చెప్పారని విమర్శించారు. తీరా బాధ్యతలు చేపట్టిన పది రోజులు గడవకముందే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి ప్రజల నడ్డీ విరిచారని మండిపడ్డారు.

# భూ కబ్జాలపై పోలీసులు ఉక్కుపాదం

## నిందితురాలు అరెస్ట్

ప్రజాపక్షం/ మావల: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఆర్కే కాలనీలో ఖాళీ స్థలాలను లక్ష్యంగా చేసుకొని భూ కబ్జాలు, నకిలీ పత్రాల సృష్టికి పాల్పడుతున్న ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ కేసు లో షబానున్నీసా అనే మహిళను అరెస్ట్ చేసి నట్లు సీఐ కర్ర స్వామి తెలిపారు. రయ్యాడి గ్రామానికి చెందిన దొనకొండ బేబీతాయ్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా, ఆమె ప్లాట్లను నకిలీ మున్సిపల్ రికార్డులతో ఆక్ర మించి బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. మాజీ కౌన్సిలర్ షైక్ రావు ఆనంద్‌తో పాలు మరో ఐదుగురు కలిసి నకిలీ పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఖాళీ స్థలాలు ఉన్న యజమానులు తమ ఈసీ, మున్సిపల్ రికార్డులను తరచూగా తనిఖీ చేసుకోవాలని సీఐ సూచించారు. కబ్జా లకు గురైన వారు ధైర్యంగా ఫిర్యాదు చేయా లని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు.

# మంచి పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకోవాలి

## పట్వర్ధన్, ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రజాపక్షం/చెన్నూరు : మంచి పుస్తకాలు చదవడం విద్యార్థులు అలవాటు చేసుకొని చదువుల్లో రాణించాలని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్వర్ధన్ పేర్కొ న్నారు. శుక్రవారం రోజున కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రంథాలయ జ్ఞానోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, గ్రంథాలయం అనేక మంచి పుస్త కాలు కలిగిన ఓ జ్ఞానసంపదని, కళాశాల లోని గ్రంథాలయాన్ని ప్రతీ ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు.ప్రస్తుతం చెన్నూ రు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యావంతులు అయిన అధ్యాపకులున్నారని, ప్రభుత్వ కళా శాలల పట్ల అపోహలు వీడి ప్రభుత్వ కళాశా లల్లోనే విద్యను అభ్యసించాలని పట్వర్ధన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పజాపక్షం/పెంచికలపేట్ : పెంచికల పేట్ మండలంలోని ఎల్లపల్లి గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ భక్తు రామచందర్ తెలిపారు. ఈ శిబిరం నేడు అనగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు జరుగనుంది.హైదరాబాద్ నుండి ప్రముఖ దంత వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజలకు దంత పరీక్షలు, వైద్య సలహాలు మరియు అవసరమైన చికిత్సలను అందించ నున్నారు.దంత సమస్యలను నిర్లక్ష్యం చేయ కుండా ముందుగానే పరీక్షలు చేయించుకో వడం ద్వారా అనేక సమస్యలను నివారించ వచ్చని గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పుస్తక పఠనంతోనే విజ్ఞాన శిఖరాలకు : కలెక్టర్



ప్రజాపక్షం/మావల: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'లైబ్రరీ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, గ్రంథాలయాలను సందర్శించే అలవాటు పెంపొందించుకోవాలని సూచిం చారు. గ్రంథాలయాలు జ్ఞానానికి హృదయ స్పందన వంటి వని, ఇవి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని నిత్య అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యా ర్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ పాఠకులను కలెక్టర్ అభినందించి పుస్తకాలను బహూకరించారు. జిల్లాలో పఠన సంస్కృతిని బలోపేతం చేసేందుకు కమ్యూ నిటీ రీడింగ్ డ్రైవ్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రజాపక్షం/ తలమడుగు: మండలంలోని కజ్జర్ల, ఝరి గ్రామాల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆది లాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే పంటను అమ్మి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశిం చారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, తహసీల్దార్ రాజ్ మోహన్, ఏవో ప్రమోద్ రెడ్డి, సర్పంచులు నారాయణ రెడ్డి, రూప కాశీరాం, నాయకులు కిరణ్ కుమార్, తోట వెంకటేష్, మార్క్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ఠ చర్యలు

## ఎస్‌పి అఖిల్ మహాజన్



ప్రజాపక్షం/ నేరడిగొండ: మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. శుక్రవారం ఆయన నేరడిగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డు లను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అంతకు ముందు స్టేషన్ ప్రహరీ గోడను, నూతన వంటగదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, గుడుంబా, మట్కా వంటి అక్రమాలను అరికట్టా లని, వీపీఓ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారులు పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ సమస్య లను త్వరగా పరిష్కరించాలన్నారు. బక్రీద్ నేపథ్యంలో రోల్ మామడ చెక్ పోస్ట్‌ను ఆకస్మాకంగా తనిఖీ చేసిన ఎస్పీ అనుమతులు లేకుండా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాబాలలో మద్యం విక్రయాలు, గంజాయి వంటి అక్రమ కార్యకలా పాలు జరగకుండా నిరంతరం తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, సీఐ రమేష్, ఎస్సై ఇమ్రాన్ పాల్గొన్నారు.

# చలో ఉస్మానియా యూనివర్సిటీ కుమ్మర్ల సభ విజయవంతం చేయండి

## జిల్లా అధ్యక్షుడు మల్లేష్

ప్రజాపక్షం /ఆసిఫాబాద్ : ఈ నెల 17 న ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ప్యాకల్టీ క్లబ్ లో జరుగు తెలం గాణ రాష్ట్ర 33 జిల్లా ల కార్యవర్గం మీటింగ్ విజయ వంతం చేయాలనీ కొమురం భీమ్ జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు కుమ్మరి. మల్లేష్ తెలిపారు. మల్లేష్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర కుమ్మర సోదరులారా,మన హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ మహా సంగ్రామా నికి సిద్ధం కండి!కుమ్మరుల ఆత్మగౌరవం, వృత్తిదారుల సమస్యలు మరియు దేవాలయాల్లో ఆది నుండి పూజారు లుగా కొనసాగుతున్న మన కుమ్మరన్నల హక్కుల కోసం వేదిక :ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ యందు,ఈ నెల 17వ తేదీన నిర్వహించ తలపెట్టిన 33 జిల్లాల సర్వసభ్య సమావేశం చారిత్రాత్మకమైనది.మన సమస్యల పరిష్కారం కోసం,మన గళాన్ని చాటడానికి నాయకత్వం వహిస్తున్న మన ప్రతి జిల్లా లో వున్నా జిల్లా కార్యవర్గం ల నాయకులం అందరం కదం తొక్కుతూ వస్తున్నారు:తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్)రాష్ట్ర అధ్యక్షులు గౌ॥ నడికుడ జయంత్ రావు నాయకత్వం లో, అడుగుజాడల్లో 33జిల్లాల నాయకులం రాష్ట్ర అధ్యక్షులు వారి బాటలో నడవాలి , ఏ పోరాట పంథాతో విజయం సాధించాలో నిర్దేశించే మన నాయ కుడు మన జయంత్ అన్న,(రాష్ట్ర అధ్యక్షులు) ఏడుకొం డల వెంకటేశం గారు (రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్)మల్కాజ్ గిరి దయానంద్ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,33 జిల్లాల నాయకులు, మండల స్థాయి ప్రతినిధులు అందరూ విచ్చేస్తు న్నారు.తెలంగాణ కుమ్మరులారా.. ఆలోచిం చండి..!మట్టిని నమ్ముకున్న మన బతుకుల్లో వెలుగులు నిండాలంటే, మన తరతరాల వారసత్వం కాపాడబడా లంటే ఈ సమావేశం ఒక గొప్ప వేదిక. జయంత్ అన్న చూపిన బాటలో,ఆయన అడుగులో అడుగు వేస్తూ యావత్ తెలంగాణ కుమ్మరులందరం ఐక్యమత్యంగా ముందుకు సాగుదాం. ఈ సర్వసభ్య సమావేశాన్ని విజ యవంతం చేసి, రాబోయే రాష్ట్ర బహిరంగ సభకు నాంది పలుకుదాం.పిలుపు: 33 జిల్లాల కుమ్మరన్నలారా, కుల బాంధవులారా,జిల్లా ల నాయకులు తరలివచ్చి మన శక్తి ఏంటో నిరూపిద్దాం..! మన హక్కుల కోసం పోరా డుదాం.. విజయం సాధిద్దాం.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ప్రజాపక్షం/ ఉట్నూర్: కాంగ్రెస్ పార్టీ ఉట్నూర్ టౌన్ అధ్యక్షుడిగా నియమితులైన సయ్యద్ నిసార్ శుక్రవారం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయా లని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా సయ్యద్ నిసార్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేద రైతులకే రైతు భరోసా అందాలి



ప్రజాపక్షం/ మావల: రాష్ట్రంలో అర్హు లైన పేద రైతులకు అందాల్సిన రైతు భరోసా నిధులు సంపన్నుల పాలు కావ డమేంటని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు తా ళ్ళ రవీందర్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మావలలో మీడియాతో మాట్లా డుతూ ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపా రాలు చేస్తూ ఐటీ రిటర్న్స్ కట్టే వారిని ఈ పథకం నుంచి తక్షణమే మినహాయించాలని డిమాండ్ చేశారు. ఒకే ఇంట్లో పాస్‌బుక్ ఉన్న ప్రతి ఒక్కరికీ కాకుండా, రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుని కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించాలన్నారు. సంపన్నుల అకౌంట్లలోకి వెళ్లే ప్రజాధనాన్ని అరికట్టి, ఆ సొమ్మును చిన్న, సన్న కారు, నిజమైన కౌలు రైతులకు మళ్లించాలని కోరారు. కొత్త మార్గద ర్శకాల్లో ఈ విధానాన్ని అమలు చేయకపోతే పేద రైతుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దళారులకు అమ్మి మోసపోవద్దు

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రజాపక్షం/ నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా పీఏసీ ఎస్ సహకారంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. నేరడిగొండ, బజార్‌హత్నూర్, కజ్జర్ల, ఝరి, గుడిహత్నూర్, భీంపూర్ కేంద్రాల్లో ఈ కొనుగోలు ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి నష్ట పోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి చివరి గింజ వరకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్లు సబ్జె కిషోర్ సింగ్, మేకల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, సీఈవోలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన మండలాధ్యక్షులకు కంది శ్రీనివాస రెడ్డి సత్కారం

ప్రజాపక్షం/మావల: జైనథ, భోరజ్, బేల మండలాల నూతన అధ్య క్షులుగా గడ్డం జగదీశ్వర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, రూప్ రావు నియ మితులు కావడం సంతోషకరమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని ఘనంగా సత్కరించారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌కు భారీ ఏర్పాట్లు

ప్రముఖ వైద్యుల సేవలు ఒకేచోట..
ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని
నిర్వాహకుల పిలుపు

**ప్రజాపక్షం /మందమర్రి :** మందమర్రి మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అరుదైన అవకాశం లభించింది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో మే 17వ తేదీ ఆదివారం మందమర్రి మార్కెట్ సమీపంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో భారీ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనున్న ఈ వైద్య శిబిరాన్ని మంచిర్యాలకు చెందిన మన ఆరోగ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు.గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ క్యాంప్‌లో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు పాల్గొననున్నారు.ఈ మెగా క్యాంప్‌లో జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్ వైద్యులు ప్రత్యేకంగా అందుబాటులో ఉండి రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సూచనలు అందించనున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం



ఎంతో అవసరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ మెడికల్ క్యాంప్ ద్వారా రక్తపోటు, షుగర్, మహిళల ఆరోగ్య సమస్యలు, శస్త్రచికిత్సలకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించబడనున్నాయని నిర్వాహకులు తెలిపారు.అవసరమైన వారికి తగిన వైద్య సలహాలు, చికిత్సలపై మార్గనిర్దేశం కూడా చేయనున్నారు.మందమర్రి ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం / మామడ :** పరిమండల్ గ్రామంలో రూ. 20 లక్షల ఎస్.హెచ్.జి. వి.ఓ. భవన నిర్మాణానికి, రూ. 320 లక్షలతో ఎస్.హెచ్. జి. వి.ఓ. వర్కింగ్ షెడ్‌ల నిర్మాణానికి రూ. 13.50 లక్షలతో నిర్మించిన సైన్స్ ల్యాబ్ ప్రారంభానికి బిజెపిఎల్పీ నేత ఎం.ఎల్.ఏ. ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రజా సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులను ఆదేశించి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని సూచించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు కోండ్ర రాజారెడ్డి, సత్యం, చంద్రకాంత్, గ్రామ సర్పంచ్ మల్లేష్, మండల బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కలిసికట్టుగా ఉండి ఎత్తిపోతల పథకాలను కాపాడుకోండి

**ప్రజాపక్షం / లోకేశ్వరం :** రైతులంతా కలిసికట్టుగా ఉండి సాగునీటి రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఎం.ఎల్.ఏ. పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం లోకేశ్వరం మండలంలోని రాజూర గ్రామంలో 37 లక్షల రూపాయల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లిఫ్ట్ ఇరిగేషన్‌లను రైతులందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. లోకేశ్వరం, ముథోల్, బాసర మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్లకు తన హాయంలో పెద్ద మొత్తంలో నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. లోకేశ్వరం మండలంలో హమ్ పథకంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం జరిగిందని, ఏడాది లోపు మండలంలో 60 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా 50 కోట్ల రూపాయల నిధులతో అర్లి వంతెన నిర్మాణ చేపడతామన్నారు. అర్లి వంతెన విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పెద్ద మొత్తంలో నిధులు ఉన్న పాలకుల నిర్లక్ష్య మూలంగా రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, కాస్త ఓపిక పట్టాలని, రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు. అదే విధంగా 28 ప్యాకేజ్ పూర్తి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని, నిధులు మంజూరు అయితే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. మండల బిజేపి అధ్యక్షులు సాయన్న, సర్పంచులు మమత భాస్కర్ రెడ్డి సంజీవరెడ్డి ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

కలెక్టర్ కె హరిత

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండ గారాలు పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగా ఉపాధి మార్గాలె కాకుండా జ్ఞానవికాసంతో మధురానుభూతి ఆనందం పొందాడానికి ఉపయోగపడుతుందని యువత పుస్తకాలు చదవడం తప్పని సరిగా అలవర్చుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రజాపాలన–ప్రగతిప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ దినోత్సవము కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కామడే అనిల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు జిల్లా విద్యా శాఖా అధికారి లలితతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలు అని అన్నారు గ్రంథాలయాలకు నేటి యువత తప్పనిసరిగా రావాలన్నారు.గ్రంథాలయాలలో ఎన్నో నవలలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు గొప్ప వారి చరిత్రకు



సంబంధించిన పుస్తాకాలు గ్రంథాలయాలలో అందుబాటులో వుంటాయన్నారు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు చక్కని వేదిక అని అన్నారు గ్రంథాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఈ గ్రంథాలయములో సన్నద్ధమై ప్రబుత్వ ఉద్యోగాలు సాదించిన వారిని శాలువాలతో సన్మానం చేశారు. కవులను సన్మానం చేశారు.ఈ కార్యక్రమములో కొన్నిలర్లు జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు పాఠకులు,కవులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యానికి తావులేదు

ఎంపిడిఓ రాజేశ్వర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/మందమర్రి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఎంపీడీవో రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని ఆదిల్‌పేట,చిర్రకుంట గ్రామపంచాయతీలలో గురువారం నిర్వహించిన ఆకస్మిక పర్యటనలో ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,నర్సరీ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణాల పురోగతి, నాణ్యత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎంపీడీవో, పనుల్లో నిర్లక్ష్యం లేదా ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు త్వరగా ఇళ్లను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేలా అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించే నర్సరీ పనులను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.ఎంపీడీవో పర్యటనతో స్థానిక సిబ్బందిలో చురుకుదనం పెరిగి పనులు మరింత వేగం పుంజుకున్నాయి.

## నూతన వాంకిడి సిఐ వేణుగోపాల్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలానికి నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ,వాంకిడి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించే విధంగా సేవలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఐ వేణుగోపాల్ గారి నాయకత్వంలో మండలంలో ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని,ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ చట్టవ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.సిఐ వేణుగోపాల్ మాట్లాడుతూ,వాంకిడి మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని,ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# తాటిపల్లిలో "రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**ప్రజాపక్షం/కౌటాల :** కౌటాల మండలంలోని తాటిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్లు ఉపేందర్, సుమిత్ర రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాలు, ఎరువుల యాజమాన్యం,పురుగులు,వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులు తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, అవసరమైన మేరకే రసాయనాలు వాడాలని సూచించారు. పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం, మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాల సాగుపై వివరించారు.సాగు నీటిని ఆదా చేసి భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలను సంరక్షించాలని పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగిన సాంకేతిక సూచనలు అందించారు.పెద్ద సంఖ్యలో రైతులు హాజరై శాస్త్రవేత్తలతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రేమలత, వ్యవసాయ విస్తరణ అధికారి ఘాయిక్వడ్ ఘన్ శ్యామ్,తాటిపల్లి సర్పంచ్ బడిగే సంతోష్,ఉప సర్పంచ్ దొంగ్రె కేశవరావు, పంచాయతీ కార్యదర్శి అనుషా, పాల్గొన్నారు.

## అమర కార్మిక నాయకులకు ఘన నివాళి




**ప్రజాపక్షం/మందమర్రి :** కార్మిక ఉద్యమాల కోసం జీవితాంతం పోరాడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమర కార్మిక నాయకులు కామ్రేడ్ వి.టి. అబ్రహం మరియు కామ్రేడ్ ఎం.డి. మునీర్‌లకు ఘనంగా నివాళులర్పించేందుకు ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసి, కార్మికులు,ప్రజాసంఘాల నాయకులు,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నివాళి కార్యక్రమం 2026 మే 16వ తేదీ ఉదయం 8 గంటలకు మందమర్రి ఏఐటీయూసీ కార్యాలయంలో జరగనుంది. కార్మిక హక్కుల సాధనలో, పేద ప్రజల సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాడిన ఈ ఇద్దరు నాయకుల సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కార్మిక నాయకులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య,గూడూరు యాదిరెడ్డి, ఎం.డి. సంధాని హాజరుకానున్నారు. వారి ప్రసంగాలు కార్మిక ఉద్యమ చరిత్రను,నాయకుల త్యాగాలను నేటి తరానికి గుర్తుచేసే విధంగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్మిక వర్గ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, అమరుల ఆశయ సాధనకై పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కార్మికులు,ప్రజాసంఘాల నాయకులు,అభిమానులు పెద్ద సంఖ్యల్లో హాజరై అమర నాయకులకు నివాళులర్పించాలని నిర్వాహకులు శైలేంద్ర సత్యనారాయణ,భీమనాధుని సుదర్శన్ కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / లోకేశ్వరం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5వ రోజు గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ నిర్వహణ అధికారికి కళాశాలలో అందుబాటులో గల పోటీ పరీక్షలకు సంబంధించిన రాజనీతి శాస్త్రం అర్థశాస్త్రం తెలంగాణ చరిత్ర ఇండియన్ హిస్టరీ మరియు విజ్ఞానానికి సంబంధించిన కొన్ని పుస్తకాలను విరాళంగా అందజేశారు.

## బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెండేడ్ల ప్రభాకర్ ప్రవీణ్ తండ్రి రెండేడ్ల వెంకటయ్య, బక్క సోమ లక్ష్మి ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు లేతకుల రంగారెడ్డి పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, దేశబోయిన ఉపేందర్, పుల్ల ఎల్ల గౌడ్, వీరమనేని సత్యనారాయణ, పెండ్లి వెంకన్న, కాసరపు రాంరెడ్డి, పెండ్లి రవి, గిరికత్తుల కొమురయ్య, గుంటుక నాగరాజు, కొత్త నాగిరెడ్డి, ఉబ్బని ప్రసాద్, చౌద దేవేందర్, గజ్జి మల్లేష్, పెండ్లి రమేష్, పట్నం సురేష్, యూత్ నాయకులు రామారపు బాబు, , పాల్గొన్నారు.

## బండి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మైనర్ బాలికను మానసికంగా బెదిరించి అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ప్రగతిశీల ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా దుర్గయ్య నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైన బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కొడుకును కాపాడుకోవడానికి మైనర్ బాలిక కుటుంబాన్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, బండి సంజయ్‌ను తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 8వ తేదీ నుండి భగీరథ్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి రోజులు గడుస్తున్నప్పటికి పోలీస్ యంత్రాంగం అరెస్టు చేయడంలో సంబంధిత పోలీస్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలోని చట్టాలు న్యాయస్థానాలు పేదోడికి మాత్రం న్యాయం చేయడంలో నిర్లక్ష్యం చూపుతూ డబ్బున్నోడికి మాత్రం చుట్టంగా మారుతున్నాయడానికి బండి భగీరథ్ సంఘటనే నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మహిళల రక్షణ పట్ల బేటి పడావో పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనాన్ని వీడి మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని బండి సంజయ్ కుటుంబం నుండి మైనర్ బాలిక కుటుంబానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు.

# జొన్న పంటల కొనుగోలు చేయాలని గన్నీ బ్యాగుల కొరత తీర్చాలని రైతుల ధర్నా




**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ మండల కేంద్రంలో శుక్రవారం రైతులు కొరమండల్ ప్రాంతంలో ప్రధాన రహదారిపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. జొన్నా పంట ఎకరానికి 20 క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది, కానీ ప్రభుత్వం ఎకరానికి 10 క్వింటాళ్ళు మాత్రం కొనుగోలు చేస్తుంది అని మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించి ఎకరానికి 20 క్వింటాళ్ళు కొనుగోలు చేయాలని తెలిపారు. మార్కెట్ యార్డ్ లో గన్ని బస్తాల కొరత తీవ్రంగా ఉంది అని బయట మార్కెట్‌లో గన్నీ బస్తా 35 రూపాయలకు కొనుగోలు చేయాల్సి వస్తుంది అని అన్నారు. పేద రైతులు గన్నీ బస్తాలు ఎప్పుడు వస్తాయని దిగులుతో ఎదురుచూస్తున్నారు. సరిపడా లారీలు అందుబాటులో లేక జొన్న బస్తాలు యార్డ్‌లోనే పేరుకుపోతున్నాయి. అని అసహనం వ్యక్తం చేశారు. రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని స్థానిక బోథ్ ఎస్.ఐ. పురుషోత్తం తెలుసుకొని తన సిబ్బందితో వెళ్ళి రైతులతో మాట్లాడి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌తో ఫోన్ ద్వారా రైతులతో మాట్లాడుతూ రెండు రోజుల సమయం ఇవ్వండి గన్నీ బస్తాల కొరత, లారీల కొరత లేకుండా, అలాగే ఎకరానికి 20 క్వింటాళ్ళ కొనుగోల విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రెండు రోజులలో సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున మహా ధర్నా, రాస్తారోకోలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, బి.ఆర్.ఎస్. మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, శ్రీధర్ రెడ్డి, బోథ్‌పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, లింగారెడ్డి, రైతులు, నవీన్ రెడ్డి, రమేష్‌రెడ్డి, మండడి శేఖన్న, పూండ్రు నర్సారెడ్డి, సంతోష్, నవ్వ రాజు, సుధాకర్ మండల ప్రజలు పాల్గొన్నారు.

# సామాన్యుల సొంతింటి కలపై రిజిస్ట్రేషన్ల పిడుగు

### నిర్మల్ జిల్లాలో పెరగనున్న భూ సారము

**ప్రజాపక్షం / నిర్మల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరులను పెంచుకోవడమే లక్ష్యంగా భూముల మార్కెట్ విలువలను సవరించాలని తీసుకున్న నిర్ణయం ఇప్పుడు నిర్మల్ జిల్లాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. జిల్లా కేంద్రమైన నిర్మల్‌తో పాటు ప్రముఖ వ్యాపార కేంద్రమైన భైంసా మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖానాపూర్ పట్టణాల్లో భూముల ధరలు జూన్ మొదటి వారం నుండి భారీగా పెరగనున్నాయి. దాదాపు నాలుగేళ్ళ విరామం తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడంతో, అటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇటు సామాన్య కొనుగోలుదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రస్తుతం అమలులో ఉన్న విలువలపై సుమారు ఇరవై నుండి యాభై శాతం వరకు పెంపు ఉండవచ్చని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ మార్పు కేవలం భూమి ధరకు మాత్రమే పరిమితం కాకుండా , రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కీలకమైన స్టాంప్ డ్యూటీ మరియు ఇతర ఫీజులపై నేరుగా ప్రభావం చూపుతోంది. నిర్మల్ జిల్లాలో గత కొన్నేళ్ళుగా రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన వృద్ధిని సాధించింది. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో కొత్తగా వెలుస్తున్న వెంచర్లు, విద్యా సంస్థలు మరియు వాణిజ్య సముదాయాల కారణంగా భూమికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచడం వల్ల, సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలు ఒక ప్లాటు కొనుగోలు చేయాలన్నా లేదా ఇల్లు కట్టుకోవాలన్నా గతంలో కంటే లక్షల్లో అధనంగా వెచ్చించాల్సి ఉంటుంది . భైంసా పట్టణంలో మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో వ్యాపార లావాదేవీలు ఎక్కువ ఇక్కడ ప్రధాన రహదారుల వెంట ఉన్న భూముల ధరలు ఆకాశాన్ని తాకనున్నాయి. అదేవిధంగా ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కూడా వ్యవసాయేతర భూముల విలువలు పెరగనుండటంతో స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ప్రకటన వెలువడినప్పటిని నుండి జిల్లాలోని సబ్ రిస్ట్రార్ కార్యాలయాలు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. ధరలు పెరగకముందే తమ భూములను లేదా




ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రజలు తాపత్రయపడుతున్నారు. నిర్మల్, భైంసా మరియు ఖానాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య గతంలో పోలిస్తే రెండు మూడు రేట్లు పెరిగింది. ఉదయం నుండే స్లాట్లు బుక్ చేసుకోవడం కోసం ప్రజలు ఇంటర్నెట్ సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు. రద్దీని తట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాలయాల పనివేళలను పొడిగించినప్పటికీ దరఖాస్తుల సంఖ్య విపరీతంగా ఉండటంతో సిబ్బందిపై కూడా పని ఒత్తిడి పెరుగుతోంది. చలానాలు కట్టడం నుండి డాక్యుమెంట్ల తయారీ వరకు ప్రతీ దశలోనూ ప్రజలు హడావుడి కినిపిస్తోంది. మరోవైపు ఈ ధరల పెంపు వల్ల రియల్ ఎస్టేట్ రంగం కొంతకాలం పటు మందగించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. భూమి విలువ పెరగడం వల్ల పెట్టుబడి పెట్టేవారు వెనకడుగు వేసే అవకాశం ఉందని, ఇది పరోక్షంగా నిర్మాణ రంగంపై ఆధారపడ్డ కార్మికులపై కూడా ప్రభావం చూపుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తన ఖజానాను నింపుకోవడానికి తీసుకున్న ఈ నిర్ణయం అభివృద్ధికి ఊతమిస్తుందని ఒక వర్గం వాదిస్తున్నప్పటికీ, సొంత ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు ఇది పెద్ద భారమని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జూన్ గడువు సమీపిస్తున్న కొద్దీ ఈ రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కొత్త మార్కెట్ విలువల ప్రభావం జిల్లా ఆర్థిక వ్యవస్థపై ఏలాంటి మార్పులు తెస్తుందో వేచి చూడాలి, మొత్తానికి నిర్మల్ జిల్లాలోని ఈ మూడు పట్టణాల్లో భూముల ధరల పెరుగుదల ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

# ముందస్తు అప్రమత్తతతో విపత్కర సమయాల్లో నష్ట నివారణ

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ముందస్తు అప్రమత్తత ద్వారానే విపత్కర సమయాల్లో నష్టపోకుండా ఉండగలుగుతామని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. భవిష్యత్తులో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతపై నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ వివరాలను హైదరాబాద్ నుండి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ డైరెక్టర్ నుండి మేజర్ జనరల్ సుధీర్ బేలాల్ , ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ నెల 18వ తేదీన వై.ఎస్. ఆర్. కాలనీలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేలా మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అంతా భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఇటువంటి ముందస్తు సన్నద్ధ ద్వారా ప్రజల్లో విపత్కర పరిస్థితుల సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి ప్రాణ నష్టాలు జరగకుండా కాపాడుకోగలుగుతామని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీ రత్నకళ్యాణి, అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, సిపిఓ జీవరత్నం, డి.ఎం.హెచ్.ఓ. రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# గడువులోగా వరి, మొక్కజొన్న కొనుగోళ్ళు పూర్తి చేస్తాం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రజాపక్షం / నిర్మల్ కలెక్టరేట్ :** జిల్లాలోని రైతాంగానికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ధాన్యం నిల్వలకు కొరత లేకుండా ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు గోదాములు, జిన్నింగ్ మిల్లులు, రైతు వేదికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు కాంట్రాక్టు లారీలతో పాటు మైనింగ్ వాహనాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ట్రాక్టర్లను కూడా అందుబాటులో ఉంచామన్నారు. హమాలీల కొరత లేకుండా తగినంత మందిని నియమించామని, రైతులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఎక్కడైనా రైతుల నుంచి అక్రమ వసూళ్ళకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### జూన్ 15 నుంచి ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ

జిల్లాలో త్వరలోనే ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జూన్ 15వ తేదీ నుంచి ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని, దీనిని ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. దేశవ్యాప్త జనగణలో భాగంగా జిల్లాలో ప్రస్తుతం హౌజ్ లిస్టింగ్ (ఇళ్ళగుర్తింపు) ప్రక్రియ వేగంగా సాగుతోందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సరైన సమాచారం అందించి సహకరించాలని నిర్ణీత గడువులోనే ఈ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్ , సుధాకర్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిశాయి. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జాదవ్ పరశురాం పరీక్షల సరళిని పర్యవేక్షించి వివరాలను వెల్లడించారు. ఉదయం జరిగిన మొదటి సంవత్సరం గణితం 1ఎ, బోటనీ, సివిక్స్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 2129 మంది విద్యార్థులను కేటాయించగా, అందులో 2014 మంది హాజరయ్యారని, 116 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మధ్యాహ్నం సెషన్‌లో జరిగిన ద్వితీయ సంవత్సరం గణితం, బోటనీ, సివిక్స్ పరీక్షలకు మొత్తం 593 మంది విద్యార్థులకు గాను 565 మంది హాజరుగా 28 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో అధికారులు ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా సాగాయని విద్యాధికారి తెలిపారు.

## నెక్కొండలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్ ఆధ్వర్యంలో నెక్కొండ బ్లాక్ ప్రెసిడెంట్, హెడ్ క్వార్టర్ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 52 మంది లబ్ధిదారులకు రూ.15.50 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. సామ్య నాయక్, పనికర సర్పంచ్ కోల లక్ష్మణ్, గోట్ల కొండ సర్పంచ్ భూక్యా జనార్థన్, రామారపు రాము, దయ్యాల వెంకన్న, పాల్గొన్నారు.

# సాహిత్యం జీవనవిధానాలను భాష ద్వారా వ్యక్తపరిచే కళ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సాహిత్యం అంటే మనుషుల భావాలను జీవన విధానాలను భాష ద్వారా వ్యక్తపరిచే ఒక కళ మాత్రమే కాదని దేశభక్తి, ప్రకృతి సౌందర్యం, సామాజిక సమస్యలు వంటి భావాలు వ్యక్తమవుతాయని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజామనోహరబాబు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 99రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం వరంగల్ హంటర్రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో సాహిత్య మరియు కళాత్మక సదస్సు ఘనంగా జరిగింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా గన్నమరాజు గిరిజామనోహరబాబు, విశిష్ట అతిథిగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, ప్రజాపాలన నోడల్ అధికారి విశ్వవిద్యాలయం ఆచార్యులు బి. హెచ్ పద్మప్రియ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజామనోహరబాబు సాహిత్యంపై విశ్లేషాణాత్మక ప్రసంగం చేశారు. భాష, అలంకారాలు, పదప్రయోగం, వాక్యనిర్మాణం వంటి అంశాలను వివరించారు. తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ విద్యార్థులు సాహిత్యం, కళలపట్ల లోతైన అధ్యయనం చేయాలని, పరిశోధక విద్యార్థులు సాహిత్యం, కళలపై అభిప్రాయాలు పంచుకోవడం ద్వారా విశ్లేషణాత్మకమైన ఆలోచన పెరుగుతుందని అన్నారు. అలాగే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి జరుగుతోందని పరిశోధనావిద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, వరంగల్ లోని జానపద గిరిజన విజ్ఞానపీఠం అస్థిత్వాన్ని కాపాడే దిశగా అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుల వారు ఎన్నో వినూత్నకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, విద్యాత్మక విషయాలలో, సిలబస్ మార్పులు తదితర విషయాలపై మార్పులు, అభివృద్ధి చేపట్టారని అన్నారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎండీ రాజ్మొహ్మద్ పీఠం లైబ్రరీకి 216 పుస్తకాలు అందచేశారు. ఈ సంరద్భంగా రాజ్మొహ్మద్ను వీసీ నిత్యనందరావు, రిజిస్ట్రార్ హనుమంతరావు సన్మానించారు. ఈ వీసీ నిత్యానందరావు మాట్లాడుతూ లైబ్రరీకి పుస్తకాలను అందజేయడం వలన విద్యార్థులకు ఉపయోగపడతాయని అన్నారు. పీఠం సిబ్బంది అతిథులను సన్మానించారు. సభానంతరం విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులు పత్రసమర్పణ చేశారు. కార్యక్రమంలో కవులు రామాచంద్రమౌళి, వల్సపైడి, విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ వనజా ఉదయ్, డాక్టర్ రత్నశ్రీ, డిప్యూటి రిజిస్ట్రార్ బాలోజీనాయక్, ఏఆర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ రంగారావు, పీఠం సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ ఆలీ ఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్ సిద్దోజు సునంద, గెస్ట్ లెక్చరల్ డాక్టర్ నోముల రాజు, డాక్టర్ సిబ్బంది ఆంజనేయులు, ఆశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టుమల్లికార్జునస్వామి దేవాలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ హుండీని శుక్రవారం వరంగల్ డివిజన్ దేవాదాయధర్మాదాయశాఖ పరిశీలకులు డి అనిల్కుమార్ ఆద్వర్యంలో లెక్కించగా రూ,2,36,408 వచ్చాయని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్రావు తెలిపారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ 28.03.2026.నుండి 15.05.2026 వరకు 48 రోజులకు గాను టికెట్ల ద్వారా రూ,53,218,వివిధ రకాల అర్జిత సేవల ద్వారా రూ,1,83,190 ఆదాయం వచ్చిందని తెలుపుతూ భక్తులు వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో సకుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీగట్టుమల్లికార్జునస్వామి వారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకోవడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయశాఖ పరిశీలకులు డి అనిల్ కుమార్,శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్రావు,అలయ అర్చకులు మహేశ్శర్మ, ఒగ్గు పూజారులు,నాయిబ్రాహ్మణులు, ఆలయ సిబ్బంది,శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సేవాసమితిసభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణలో మాక్ డ్రిల్స్ స్పందన కీలకం

### రెవెన్యూ డి.ఎం కార్యదర్శి దాసరి హరిచందన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంలో మాక్ డ్రిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రెవెన్యూ విపత్తు నిర్వహణ కార్యదర్శి దాసరి హరిచందన అన్నారు. ఎక్సర్సైజ్కు సంబంధించి పలు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, జిల్లాల యంత్రాంగంతో శుక్రవారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటైర్డ్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్, రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ లతో కలిసి రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 18న వివిధ జిల్లాల్లో రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్సైజ్లు జరగనున్నాయి తెలిపారు.2025 డిసెంబర్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ విపత్తు పరిస్థితుల్లో వివిధ శాఖల నుండి త్వరిత స్పందన, సమన్వయ సేవలను నిర్ధారించడంలో ఎంతో ఉపయోగపడ్డాయని కార్యదర్శి అన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్స్ క్షేత్రస్థాయిలో లోపాలను గుర్తించడంలో సహాయపడతాయని, శాఖలు క్రమబద్ధమైన పద్ధతిలో ప్రణాళిక, సంసిద్ధతను మెరుగుపరచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ మే 18న జరిగే వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలపై మాక్ ఎక్సర్సైజ్లలో దాదాపు 60 శాఖలు, కేంద్ర ఏజెన్సీలు పాల్గొంటాయని చెప్పారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సహకారంతో తెలంగాణ 2025 డిసెంబర్లో వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై మొదటిసారి మాక్ డ్రిల్స్ నిర్వహించిందని, ఇది అంతర్ శాఖ సంసిద్ధతను. విపత్తులకు త్వరిత స్పందనను గణనీయంగా బలోపేతం చేసిందని ఆయన అన్నారు. 2026 సంవత్సరానికి వరదల సంబంధిత మాక్ డ్రిల్స్ 13 జిల్లాల్లో, పారిశ్రామిక ప్రమాద డ్రిల్స్ ఐదు జిల్లాల్లో, అటవీ అగ్ని మాక్ డ్రిల్స్ నాలుగు జిల్లాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్సర్సైజ్ల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అన్ని శాఖలను ఆయన ఆదేశించారు.న్యూఢిల్లీ నుండి వర్చువల్గా సమావేశంలో పాల్గొన్న ఎన్డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ (రిటైర్డ్ మేజర్ జనరల్), వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని పరిస్థితుల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల పాత్రలు, బాధ్యతలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు.18న జరిగే రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన అనేక సూచనలు కూడా చేశారు. ఈ ప్రజెంటేషన్లో అంతర్శాఖ సమన్వయం, ప్రణాళిక, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ మార్గదర్శకాలు, సహాయ శిబిరాల ఏర్పాటు, ఆసుపత్రి సంసిద్ధత, అటవీ అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన నివారణ చర్యల గూర్చి వివరించడం జరిగింది. హనుమకొండ కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ భూక్య సంజీవ్, డీడబ్ల్యూవో విశ్వజ, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, హనుమకొండ ఏసిపి నరసింహారావు, జి డబ్ల్యూ ఎం సి అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ లింగం, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి రవి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు:**జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రం వద్ద సమగ్ర శిక్షణ కమ్యూనిటీ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్దార్ధ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఏదో ఒక విభాగంలో ప్రతిభావంతులై ఉంటారు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, వారి పట్ల జాలి చూపకుండా వారికి మక్కువ ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం సమగ్ర శిక్షణ, అలింకో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో విద్యార్థుల అవసరాలను బట్టి వారికి ఉపకరణాలను డిఇఒ సిద్దార్ధ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సమగ్ర శిక్షణ కమ్యూనిటీ అండ్ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య మాట్లాడుతూ అలింకో సంస్థ జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు అందజేయడానికి ముందుకు రావడం హర్షనీయమని, ఈ కార్యక్రమంలో 46 మంది విద్యార్థులకు 58 ఉపకరణాలను అందజేయడం జరిగిందని వారు అన్నారు. కావున ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు బాధపడకుండా పిల్లలను సమీప పాఠశాలకు లేదా మీ మండల కేంద్రంలోని భవిత కేంద్రానికి విధిగా పంపించాలని భవిత కేంద్రం వద్ద విద్యార్థుల అవసరాలను గుర్తించి తదనగుణంగా విద్యాబోధన చేయడం జరుగుతుందని, వారికి అనుగుణమైన అభ్యసన పరికరాలు అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. డిసిఈబి కార్య దర్శి ఈ సూర్య నా రాయణ, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్లు సైకం శ్రీనివాస్ రెడ్డి, బి శ్యా మ్ సుందర్ రెడ్డి, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరు పతి, అలింకో ప్రతినిధులు పట్నాయక్, గణేష్లతో పాటుగా జిల్లా లోని ఐఈఆర్పిలు 46 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## అధైర్యపడద్దు.. అండగా ఉంటాం

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ప్రజాపక్షం /నడికూడ :** ఇటీవల రేగొండ మండలంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నడికూడ మండల కేంద్రానికి చెందిన ఊర మౌనిక, ఊర హనీవిత,మాదారపు భాస్కరరావు, మమత,ఒరగంటి సంధ్యరాణిలను పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెబుతూ, “అధైర్యపడొ ద్దు ..మీకు మేము అండగా ఉంటాం” అని భరోసా ఇచ్చారు. అలాగే ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.స్థానిక మండలం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరి దర్శక్ పర్యాటక గైడ్లకు శిక్షణ

**ప్రజాపక్షం/ములుగు:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్న తెలంగాణ పర్యాటక శాఖ, ములుగు జిల్లాలో గిరి దర్శక్ పర్యాటక గైడ్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. కర్రిగుట్టల ప్రాంతంలోని పర్యాటక కేంద్రాల్లో గైడ్లుగా సేవలందించేందుకు ఎంపికైన యువతకు ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకాన్ ఐపిఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో రామప్ప, మేడారం, లక్నవరం, మల్లూరు, బోగత జలపాతం లాంటి పర్యాటక చారిత్రక ప్రదేశాలను సందర్శించే పర్యాటకులకు వాటి ప్రాముఖ్యతను విస్తరించి రాష్ట్రంలో ములుగు జిల్లాను పర్యాటక రంగంలో ముందుంచడానికి గైడ్లు కృషి చేయాలని, పర్యాటకులకు సేవలను అందించి వారి మన్నలను పొందాలని అన్నారు. పర్యాటకుల పట్ల గైడ్లు అనుసరించాల్సిన విధానాలపై ఉమ్మడి జిల్లా పర్యాటక అధికారి శివాజీ, రామప్ప టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ అవగాహన కల్పించారు.

**పర్యాటక సమాచార మొబైల్ మ్యూజియం అద్భుతం**
**ఎస్ఫి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్**

తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ మ్యూజియాన్ని ములుగు జిల్లా ఎస్పి ప్రారంభించారు. ములుగు ఎస్పి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొబైల్ మ్యూజియంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన ఛాయా చిత్రాలు, ప్రత్యేక ఆకర్షణలు, పర్యాటక విశేషాలు ప్రదర్శనకు ఉంచగా ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మ్యూజియం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ మొబైల్ మ్యూజిఎం అద్భుతంగా ఉందని, రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్పి మనన్ భట్ ఐపిఎస్, డిఎస్పి రవీందర్, డిపిఆర్ఓ రఫీక్, డిటిఓ శివాజీ, గైడ్ విజయ్ కుమార్, టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, టూరిజం సిబ్బంది ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ డే సందర్భంగా గూడూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**ప్రజాపక్షం/గూడూరు;**తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషన్ డే సందర్భంగా గూడూరు శాఖ గ్రంథాలయంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించారు. శాఖ గ్రంథాలయ అధికారి మెరుగు నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు విద్యార్తులు ప్రజాప్రతినిధులు పుస్తకాభిమానులు ఆసక్తిగా హాజరయ్యారు.ఈకార్యక్రమంలో గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు. సమాజ అభివృద్ధికి విద్య గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని ఆమే పేర్కోన్నారు.యువత పుస్తక పఠనంపై ఆస్తకి పెంపోందించుకొవాలని సూచించారు.విద్యార్థులు పోటి పరీక్షలకు సిద్దమయ్యే క్రమంలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి ఎల మందల శ్రీనువాస్ సునీల్ చంద్పాషా తదితరులు పాల్గొన్నారు.